Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 161
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 01, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారికి సిఎం అండ


2లో..

## ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా

# మన బలాలు

- వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం
- గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం
- సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం
- నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు
- తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం

ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జనవరి31 :** వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు.పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో



ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క – సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.

## రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త

# ఆవిష్కరణలు



### దిగ్విజయంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌ను ప్రయోగం

**న్యూఢిల్లీ,జనవరి31 :** ఆదిత్య ఎల్–1 మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న కక్షలోకి ఆదిత్య ఎల్–1 ప్రవేశించిందని ప్రశంసించారు. చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించిందన్నారు. దేశంలో 5జీ నెట్ వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. జి20 సమావేశంలో భారత్ విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంటులో తన తొలి ప్రసంగం అని తెలిపారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయన్నారు. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించుకు న్నామని, నారీ శక్తి వందన్ అధినీయం చట్టం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించామని ఆమె చెప్పారు. ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారిగా 107 పతకాలు గెలుచుకుందని, ఆసియా పారా క్రీడల్లో కూడా భారత్ 111 పతకాలు సాధించిందని ముర్ము ప్రశంసించారు. భారత్‌లో తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించామని, పేదరిక నిర్మూలనే ప్రధాన లక్షంగా భారత్ ముందుకెళ్తోందని స్పష్టం చేశారు.

## నేడు ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం



- స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం

వివరాలు 2లో..

## నగర సిపి సంచలన నిర్ణయం

- పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ

వివరాలు 2లో..



## నగర ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి



- మూడు కమిషనరేట్ల పరిధిలో కార్యాచరణ
- ట్రాఫిక్ చిక్కులు వీడేలా చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జనవరి31 :** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ చేశారు. గేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచిస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్ల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సూచించారు. దరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రేవంత్ ఆదే శించారు. కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమి ంచేందుకు వెంటనే తగినంత మంది హోంగా ర్డుల నియామకాలు చేపట్టాలని... మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశిం చారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోం గార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని రేవంత్ కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ విధులకు వినియోగించుకోవాలన్నారు.

## కేజ్రీవాల్‌కు మరోమారు

# ఇడి సమన్లు



### 2న హాజరు కావాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ,జనవరి31 :** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీచేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇవాళ ఈడీ ఐదోసారి సమన్లు ఇచ్చింది. ఇప్పటివరకూ ఆయన ఈడీ ఎదుట విచారణకు హాజరుకాని విషయం తెలిసిందే. లిక్కర్ కేసులో మొదటిసారి ఆయన నవంబర్ 2వ తేదీన సమన్లు ఇచ్చింది ఈడీ. ఆపై డిసెంబర్ 21న రెండోసారి, జనవరి 3వ తేదీన మూడోసారి, జనవరి 13వ తేదీన నాలుగోసారి సమన్లు జారీ చేసింది. అయితే పార్టీ వ్యవహారాల పేరిట ఆయన విచారణకు డుమ్మా కొడుతూ వస్తున్నారు. తాజాగా ఐదోసారి నేడు జారీ చేసిన సమన్లలో ఫిబ్రవరి 2వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈడీ కోరింది. ఈసారి గనుక ఆయన హాజరు కాకుంటే.. అరెస్ట్ వారెంట్ కోసం ఈడీ కోర్టును ఆశ్రయించవచ్చు. మరోవైపు తొలి నుంచి ఆయన ఈడీ నోటీసులను బీజేపీ ప్రతీకార రాజకీయ చర్యగా.. సార్వత్రిక ఎన్నికల ముందు జరుపుతున్న కుట్రగా అభివర్ణిస్తూ వస్తున్నారు. అయితే ఇందులో ప్రతీకార రాజకీయాలాంటిదేం లేదని.. మాత్రం దర్యాప్తు సంస్థలు స్వేచ్ఛగా తమ పని తాము చేసుకుంటున్నాయని బీజేపీ చెబుతోంది.

## కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే పూర్తిస్థాయి బడ్జెట్

- పాతపద్ధతినే తాము కొనసాగిస్తున్నాం
- అభివృద్ధి చెందుతున్న దేశానికి అనుగుణంగా బడ్జెట్
- మీడియా సమావేశంలో వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి31 :** కేంద్రంలో కొత్త ప్రభు త్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బ్జడెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడు తుండటం, ఇది ఎన్నికల సంవ త్సరం కావ డంతో ఈసారి మధ్యంతర బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ను సమర్పించడం ఆనవా యితీగా వస్తోంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ ఫిబ్రవరి 1వ తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. బడ్జెట్‌కు ముందురోజులోక్ సభలో ప్రవేశపెట్టాల్సిన ఎకనామిక్ సర్వే ను ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో సభలో ప్రవే శపెట్టడం లేదు. బుధవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసం గం చేయడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. తాత్కాలిక బడ్జెట్లో ప్రధా నంగా మహిళా రైతులకు ప్రధాన మంత్రి కిసా న్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదుసాయాన్ని కేంద్రం రెట్టింపు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే వీలుం ది.బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. పద్దు ఎలా ఉండబో తోందో వెల్లడించారు. భారత్ రోజు రోజుకీ అభివృద్ధి దిశగా ముం దడుగు వేస్తోం దని, ఈ మధ్యంతర బడ్జెట్ అందుకు తగ్గట్టు గానే ఉంటుందని తెలిపారు. ప్రజల ఆశీర్వా దాలతో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని స్ప ష్టంచేశారు.కొత్త ప్రభుత్వంఏర్పాటయ్యాక పూర్తి స్థాయిబడ్జెట్‌ని ప్రవే శపెట్టే సం ప్రదాయాన్నీ తాము అనుసరిస్తామని వివరించారు.

## మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ భూమాయ

- రంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలో పడావు జాగా
- 25 ఎకరాల 19 గుంటలు కొన్న మాజీ సీఎస్
- రూ. 2 లక్షలకు ఎకరా చొప్పన కొన్నట్టు టాక్
- అక్కడ ఎకరం ధర రూ. 3 కోట్ల పైమాటే
- రైతుబంధులోనూ లక్షలు మింగినట్లు ప్రచారం

**హైదరాబాద్,జనవరి31 :** గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారుల బాగోతాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ భూముల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన భూములపై ఇప్పటి వరకు రూ. 14,05,550 రైతుబంధు తీసుకున్నట్టు తెలుస్తోంది. పంటలుసాగు చేసేందుకు పెట్టుబడి సాయం కింద రైతులకు అందించింది. సోమేష్ కుమార్ ఆ భూమిని సాగు చేయకపోయినా రైతుబంధు తీసుకున్నారని సమాచారం. రెండు పంటలకు కలిపి సంవత్సరానికి రూ.2,52,750 చొప్పున రైతుబంధు తీసుకున్నట్లు ఆధారాలు లభించాయి. ఆయన కొనుగోలు చేసిన25 ఎకరాల 19 గుంటలు భూమి మొత్తం రాళ్లు, గుట్టలు మాత్రమే ఉన్నట్లు




తెలిసింది. సాగుకు అనువుగా లేకపోయినా.. రైతుబంధు కింద సాయం పొందినట్లు వెల్లడైంది. ఆయన కొనుగోలు చేసిన భూములతో పాటు ఆ చుట్టుపక్కల సాగుకు అనువు కానీ మె?త్తం 150 ఎకరాలకు రైతుబంధు మంజూరైనట్లు తెలిసింది. రంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలోని 25 ఎకరాల భూమిని సోమేష్ కుమార్ కొనుగోలు చేశారు. 2018లో నలుగురు దగ్గర నుంచి ఈ భూమిని కొన్నట్టు తెలుస్తోంది. అక్కడ ఒక్కో ఎకరం రూ. 3 కోట్లు పలుకుతుండగా.. ఎకరాకు రూ.2 లక్షలు మాత్రమే చెల్లించి ఖరీదైన భూమిని కారు చౌకకు దక్కించుకున్నట్టు తెలిసింది. ఈ భూమిని అతి తక్కువ ధరకే కొనుగోలు చేయటం వెనుక ఏదో జరిగి ఉంటుందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చర్చ సాగుతోంది. క్విడ్ ప్రోకో జరిగినట్లు ఏసీబీ అనుమానం వ్యక్తం చేస్తోంది. సోమేశ్ కుమార్ తన భార్య జ్ఞానముద్ర పేరు మీద ఈ భూములు రిజిస్ట్రేషన్ చేయించారు.



అయితే తాను నిబంధనల ప్రకారమే భూమిని కొనుగోలు చేశానని సోమేశ్ కుమార్ చెబుతున్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తనకు అలాట్ చేసిన నివాస స్థలంలో నిర్మించుకున్న ఇంటిని అమ్మేసి ఈ జాగా కొన్నట్టు తెలిపారు. అప్పటి ప్రభుత్వం.. భూమి కొనుగోలుకు అనుమతి కూడా ఇచ్చిందని వివరించారు.

# నగర సిపి సంచలన నిర్ణయం

## పంజాగుట్ట స్టేషన్ సిబ్బంది మొత్తం బదిలీ



**హైదరాబాద్,జనవరి31 :** హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకు న్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తాన్ని మార్చేస్తూ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం 85 మంది సిబ్బందిని హైదరాబాద్ సీపీ బదిలీ చేశారు. భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వ్యవహారంతో పాటు కీలకమైన విషయాలు బయటకు పొక్కడంపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ మొదలు.. హోంగార్డ్ వరకు సిబ్బందిని బదిలీ చేశారు. 85 మంది సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం ఇదే మొదటిసారి. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ నుంచి కొత్తగా సిబ్బందిని పంజాగుట్టకు నియామకం జరి గింది. కీలకమైన విషయాలు బయటకి పొక్కడంపై ఆగ్రహంగా ఉన్న ప్రభుత్వం.. ప్రజా భవన్ లోని ప్రభుత్వ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారని ఆరోపణలపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. మాజీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది మొత్తంపై బదిలీ వేటు పడింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు కొత్త సిబ్బందిని సీపీ కేటాయించారు. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పంజాగుట్ట పీఎస్‌కు కొత్త సిబ్బంది నియమించారు. ఒకే పోలీస్‌స్టేషన్ నుంచి 85 మంది సిబ్బందిని బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఇప్పటికే 82 మందికి కొత్తగా పోస్టింగ్‌లు ఇచ్చారు.

# రాజధాని బస్సులో 20కిలో గంజాయి స్వాధీనం



**భద్రాద్రికొత్తగూడెం,జనవరి31 :** గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారు. ఎక్కడి కక్కడ తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం ఆర్టీసీ బస్సులో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో 20 కిలోల గంజాయి పట్టుబడింది. భద్రాచలం నుంచి హైదరాబాద్ వెళ్తున్న రాజధాని బస్సులో తనిఖీ చేస్తుండగా రెండు బ్యాగుల్లో గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# 2న ఇంద్రవెల్లికి సిఎం రేవంత్ రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



**ఆదిలాబాద్,జనవరి31 :** ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లిలో పర్యటించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో ఇంద్ర వెల్లిలో సభ ఏర్పాట్లను పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్క కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి బుధ వారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం సభకు త్వరగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపా లు ఉండొద్దన్నారు. కాగా, ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డిప్రారంభించనున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించిన ఆయన సీఎం అయిన తర్వాత కూడా తొలి సభను అక్కడే నిర్వహించబోతున్నారు. ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనానికి శంఖుస్థాపన చేయనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలి సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కెటిఆర్‌పై మాణిక్యం పరువనష్టం నోటీసులు

**హైదరాబాద్,జనవరి31 :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను కొడుకు అని సంబోధిస్తూనే కాంగ్రెస్ పార్టీ నేత మాణిక్యం ఠాగూర్ షాక్ ఇచ్చారు. కొడుకుకు పరువు నష్టం నోటీసు పంపినట్టు మాణిక్యం ఠాగూర్ తెలిపారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్‌లో ఉల్లాసంగా గడుపుతూ ఉండొచ్చు కానీ 7 రోజుల్లో నోటీసుపై స్పందించాలని మాణిక్యం ఠాగూర్ కోరారు. కేటీఆర్ 7 రోజుల్లో స్పందించకపోతే కోర్టుకు వెళ్తామని తెలిపారు. జనవరి 28న సిరిసిల్లలో కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై మాణిక్యం ఠాగూర్ నోటీసులు ఇచ్చారు.

# వేములవాడ దేవాలయ అభివృద్ధిపై సిఎం సమీక్ష



**హైదరాబాద్,జనవరి31 :** వేములవాడ టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీతో డా.బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం ప్రారంభమైంది. ఈ సమీక్ష సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత అధికారులు హాజరయ్యారు. కాగా, వేములవాడ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఇతర అంశాలపై సమీక్షలో చర్చించనున్నారు.

# బిఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు సంక్షేమం

## కులసంఘాల భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**జగిత్యాల,జనవరి31 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. అన్ని మతాలతో పాటు అన్ని కులాలకు సమూచిత గౌరవం కల్పించింది. కుల సంఘాల కోసం నిర్మించిన భవనాలు సబ్బండ వర్గాలకు ఆత్మగౌరవ ప్రతీకలుగా నిలుస్తున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎస్డీఎఫ్ నిదులు రూ. 2.50 లక్షలతో విశ్వబ్రాహ్మణ సంఘం, ఎల్లమ్మ ఆలయం వద్ద సీడీపీ నిధులు రూ.6.50 లక్షలతో నిర్మించిన గౌడ సంఘం నూతన భవనాలను డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ దావా వసంత, ఎమ్మెల్సీజీవన్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ మహేష్, ఉప సర్పంచ్ చంద్రయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు తిరుపతి గౌడ్, మల్లేశం గౌడ్, రాజి రెడ్డి, గంగారాం, హరీశ్, మాజీ ఎంపీటీసలు కుడుకల లక్ష్మణ్, రాజ నర్సయ్య, ఏఈ రాజ మల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం కసరత్తు

## రాష్ట్రంలోనూ ఓటాన్‌కే ప్రభుత్వం మొగ్గు

**హైదరాబాద్,జనవరి31 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి రెండో వారంలో జరగనున్నాయి. శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నట్లు అధికార వర్గాల సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి అందనున్న నిధుల మొత్తాన్ని బేరీజు వేసుకొని పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టే దిశలో ప్రభుత్వ యోచిస్తోంది. ఈ బడ్జెట్ సమావేశాలు సుమారు 6 రోజులు కొనసాగనున్నాయి. కాగా.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. మెదక్ జిల్లా పూర్వ రామాయంపేట మాజీ ఎమ్మెల్యే రామన్నగారి శ్రీనివాస్ రెడ్డి మృతిపట్ల సభ సంతాపం తెలిపింది. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరిశ్వర్ రెడ్డి, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మృతిపట్ల శాసనసభ సంతాపాన్ని తెలియజేసింది.

# స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారికి సిఎం అండ

- ఆమె వ్యాపారానికి అడ్డంకులు వద్దని ఆదేశం
- అక్కడే వ్యాపారాం నిర్వహించుకునేలా సూచన
- ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్న రేవంత్



**హైదరాబాద్,జనవరి31 :** చిరు వ్యాపారి కుమారి ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలన్న అధికారుల నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫుడ్ స్టాల్ స్థల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ, ఎంఏయూడీ అధికారులకు రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. కుమారి మొన్నటివరకు వ్యాపారం చేసుకున్న స్థానంలోనే తన వ్యాపారాన్ని తిరిగి కొనసాగించుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలనలో సామాన్యులకి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. త్వరలోనే ఆమె స్టాల్‌ను సందర్శిస్తామని సైతం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్ అనగానే ఇటీవలి కాలంలో కుమారి పేరు బాగా వినిపిస్తోంది. ఆమె కొన్నేళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ ఇటీవలి కాలంలో కొందరు యూట్యూబ్ ఛానల్స్ వాళ్లు బ్లాగ్స్ చేయడంతో ఆమె వీడియోలు బాగా వైరల్ అయిపోయాయి. దీంతో ఆమె ఓవర్ నైట్‌లో యూట్యూబ్ స్టార్ అయిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట అయితే కుమారి ఫుడ్ ట్రక్ వద్ద విపరీతమైన రద్దీ ఉంటోంది. తాజాగా ఆ ఏరియాలో ఆమె ఫుడ్ స్టాల్ కారణంగా విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో ఆమె ఫుడ్ ట్రక్‌ను ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. ఆమె పోలీసులను ఫుడ్ వేస్ట్ అవుతుందని వేడుకోవడంతో వదిలేశారు. కాగా.. గత రాత్రి ఆ ఏరియాలో ఫుడ్ కోసం వేసి టెంట్లన్నింటినీ పోలీసులు తొలగించారు. ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలని అధికారులు ఆదేశించారు. ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఫుడ్ స్టాల్ స్థల మార్పిడి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయిన కుమారి ఆంటీ హోటల్ రాజకీయంగా కూడా దుమారం రేపింది. కారణం ఏదైనా సరే ఆమె హోటల్‌ను పోలీసులు తీసేయడం వివాదమైంది. రేవంత్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించాల్సి వచ్చింది. కుమారి అంటీ హోటల్ అక్కడే కొనసాగించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు రక్షణ ఉంటుందని... స్వయం ఉపాధితో బతికే వారికి అండగా ఉంటామన్నారు. కుమారి అంటీ హోటల్ నిర్వహించకునే విధంగా ట్రాఫిక్ పోలీసులు అనుమతి ఇవ్వాలని డీజీపీని ఆదేశించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీపీఆర్వో అయోధ్యరెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు పెట్టారు. ఆవిడ విక్రయించే వంటకాలు రుచికరంగా ఉండటంతో కుర్రకారు అక్కడ తినేందుకు క్యూ కడతారు. వారు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కు చేస్తుండటంతో రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు ఆటంకం కలుగుతోంది. దీంతో కుమారి ఆంటీపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డుపై అమ్మడానికి వీల్లేదంటూ ట్రాఫిక్ పోలీసులు ఆమెను హెచ్చరించారు. దీంతో కుమారి ఆంటీ తాను నమ్ముకున్న సోషల్ మీడియానే మరొకసారి ఆశ్రయించారు. తనకు న్యాయం చేయాలంటూ వీడియోలు పోస్ట్ చేశారు. మీడియా వల్లనే తనకు పేరొచ్చిందనీ, ఇప్పుడు కూడా మీడియానే తనకు సాయం చేయాలని ఆమె వేడుకున్నారు.చివరకు కుమారీ ఆంటీ విన్నపాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరాయి. కుమారీ ఆంటీ అంగడిని అక్కడినుంచి తొలగించనక్కరలేదని, అక్కడే ఆమె తన వ్యాపారం కొనసాగించుకోవచ్చునని స్పష్టం చేసింది.

# నేడు ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం

## స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం



**హైదరాబాద్,జనవరి31 :** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంత కాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది నవంబర్ లో ఎన్నికలు జరిగి, డిసెంబర్ లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజ యకేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీ ఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రమాణస్వీకారానికి నేటి మధ్యాహ్నం ముహూర్తం ఖరారు చేశారు.

# కవితకు ఇప్పడే ఫూలు గుర్తుకు వచ్చారా



## కవితపై మంత్రి పొన్నం మరోమారు విమర్శలు

**హైదరాబాద్,జనవరి31 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ మంత్రుల మాటల దాడులు కొనసాగుతున్నాయి. మహనీయులు జ్యోతిరావుపూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలంటూ కవిత చేసిన ప్రతిపాదన వివాదానికి దారి తీసింది. 'పదేళ్లు మీ ప్రభుత్వంలో ఏం చేశారు' అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించగా.. పది సంవత్సరాలు బీఆర్ఎస్‌కు పూలే గుర్తుకు రాలేదా? అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి... కవిత నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చాక సామాజిక న్యాయం గురించి మాట్లాడాలని హితవుపలికారు. పూలే విగ్రహం పేరుతో కవిత రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత లిక్కర్ కేసులో బిజీ లేనట్టు?న్నారని... అందుకే కొత్త నినాదం ఎత్తుకున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కులగణన చేస్తామని మాట ఇచ్చామని... చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామన్నారు. కులగణనకి సంబంధించి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కులగణన శాస్త్రీయంగా జరుగుతుందని స్పష్టం చేశారు. కులగణన బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# జ్ఞానవాపిలో శివుడికి పూజలు

## బేస్‌మెంట్ ప్రాంతలో పూజలకు కోర్టు అనుమతి



**వారణాసి,జనవరి31 :** కాశీ కూడా హిందూవులదే.. వారణాసి పుణ్యక్షేత్రంలో ఉన్న జ్ఞానవాపి మసీదు బేస్ మెంట్ ప్రాంతంలో శివుడికి పూజలు చేసుకోవచ్చని వారణాసి కోర్టు సంచలన తీర్పు ఇచ్చి ంది. జ్ఞానవాపి మసీదుపై జరిగిన విచారణలో బుధవారం ఈ మేరకు తీర్పు వెల్లడించింది న్యాయస్థానం.కోర్టు తీర్పుతో హిందువులకు ఇది అతిపెద్ద విజయం అని కాశీవిశ్వనాథ ట్రస్ట్ తెలిపింది. దీంతో వారం రోజుల్లో పూజలు ప్రారంభిస్తామని కాశీవిశ్వనాథ ట్రస్ట్ ప్రకటించింది. జ్ఞానవాపి మసీదులో వారం రోజుల్లో శివుడికి పూజలు చేయటానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు లాయర్ శంకర్ జైన్. ఇకపై జ్ఞానవాపి మసీదులో శివుడికి పూజలు చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కోర్టు తీర్పు తర్వాత కాశీ విశ్వనాథుని ట్రస్ట్ స్పందించింది. వారం రోజుల్లో మసీదులోని వ్యాస్ కా టెఖానా ప్రాంతంలో ఉన్న హిందూ దేవతల విగ్రహాలకు పూజలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించింది. జ్ఞానవాపి మసీదులో బేస్‌మెంట్‌లో పూజలు చేసేందుకు హిందువులను బుధవారం వారణాసి కోర్టు అనుమతించింది. విశ్వనాథుని ఆలయం నుండి పూజారులు పూజలు నిర్వహించవచ్చని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మసీదు బేస్ మెంట్ లోకి ప్రవేశించకుండా నిరోధించే బారికేడ్లను తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) సర్వే సమయంలో ఈ ప్రాంతంలోకి ప్రవేశించకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు 1993కి ముందు తరహాలోనే బేస్‌మెంట్‌లో పూజలకు వెళ్లేందుకు అనుమతించాలని హిందూ పిటిషనర్ల తరుపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీనిపై ఇంతేజామియా మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. బేస్‌మెంట్ మసీదులో భాగమని స్పష్టం చేశారు. అక్కడ పూజలు చేయడానికి వీలు లేదన్నారు. బేస్‌మెంట్ మసీదులో భాగమని, అది వక్ఫ్‌బోర్డు ఆస్తి అని పేర్కొన్నారు. అక్కడ పూజలు చేయకూడదని వాదించారు.

# ఎసిబి కస్టడీకి శివ బాలకృష్ణ

- 8 రోజులపాటు విచారించనున్న అధికారులు

**హైదరాబాద్,జనవరి31 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయి ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. ఎనిమిది రోజుల పాటు శివ బాలకృష్ణ ఏసీబీ కస్టడీలో ఉండనున్నారు. ఈ మేరకు బుధవారం శివ బాలకృష్ణను అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఈ విచారణలో మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది. కాగా, రెరా కార్యదర్శి శివ శివబాలకృష్ణపై సస్పెన్సన్ వేటు పడిన సంగతి తెలిసిందే. శివబాలకృష్ సస్పెన్షన్‌పై హెచ్ఎండీఏ మెట్రో పాలిటన్ కమిషనర్ దాన కిశోర్ మంగళవారం రాత్రి ఉత్వర్వులు జారీ చేశారు. గతంలో మెట్రో రైల్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా పని చేశారు శివ బాలకృష్ణ. రెరా ఇంచార్జి కార్యదర్శిగా కూడా పని చేశారు.

# చలాన్ల గడువు ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు

**హైదరాబాద్,జనవరి31 :** తెలంగాణలో ట్రాఫిక్ ఛలాన్ల రాయితీ గడువును మరోసారి పెంచారు. ఫిబ్రవరి)15వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం బుధ వారం ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత పొడిగింపు ఉండదని అధికార వర్గాలు వెల్లడించినా.. పొడిగింపు వైపే ప్రభుత్వం మొగ్గ చూపించినట్లు స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే.. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు అవకాశమిచ్చారు. తొలుత పదిహేను రోజుల పాటు అవకాశమిచ్చిన పోలీసులు ఆ తర్వాత జనవరి 10 నుంచి ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

# షర్మిల భద్రత తగ్గించడం సరికాదు

## ఆమెకు భద్రత పెంచాలన్న రఘువీరా

**విజయవాడ,జనవరి31 :** ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సెక్యూరిటీని ప్రభుత్వం తగ్గించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తొలుత 4 ప్లస్ 4 గా ఉండే భద్రతను ఆ తరువాత 2ప్లస్ 2కు తగ్గించారని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు తాజాగా ఆ భద్రతను 1ప్లస్ 1 కు తగ్గించారని తెలిపింది. అయితే తనకు భద్రత పెంచాలని జనవరి 22న ఏపీ డీజీపీకి షర్మిల లేఖ రాశారు. అయినప్పటికీ స్పందించక పోవడంతో పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. భద్రత తగ్గించడంపై 'ఎక్స్' వేదికగా రఘువీరా ట్వీట్ చేశారు. 'ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి 4ప్లస్ 4 సెక్యూరిటీ కలిగి ఉండే వారు. ప్రజాక్షేత్రంలో చురుకుగా ఉన్న ఈ తరుణంలో 2ప్లస్ 2 కు తగ్గించారు. ఇప్పుడు మరలా 1ప్లస్1కు తగ్గించారు. కార్యకర్తల సమావేశాల నిమ్మిత్తం మేము రాష్ట్రముంతా తిరిగినప్పుడు.. ఎన్నికల తరుణంలో, ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడం నేను గమనించాను. కాబట్టి అత్యవసరంగా, తక్షణం షర్మిల కోరిన విధంగా 4?4 సెక్యూరిటీ... ఎస్కార్ట్ వాహన సౌకర్యం కల్పించగలరు' అంటూ ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌ని ఉద్దేశించి రఘువీరా రెడ్డి ట్వీట్ చేశారు.

# 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు

- టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీకి చర్యలు
- త్వరలోనే ఉద్యోగాల భర్తీ చేపడతామన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి31 :** టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామకపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ.. త్వరలో 15వేల పోలీసు ఉద్యోగాలూ భర్తీ చేయనున్నట్టు చెప్పారు. 'విద్యార్థుల త్యాగాల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూసే ప్రభుత్వం ఇది. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర. గడిచిన పదేళ్లలో తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరలేదు. గత ప్రభుత్వం వాళ్ల కుటుంబసభ్యుల గురించి మాత్రమే ఆలోచించింది. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించింది. కుమార్తెను ప్రజలు ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి కేసీఆర్ ఆలోచించలేదు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుంది. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త చైర్మన్, సభ్యులను నియమించాం. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలే ఎజెండా కావాలి !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అంటే ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రభుత్వంలో చివరిది అంటే...మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. ఇదంతా షరా మామూలుగా జరిగే వ్యవహారమే. ఇందులో అద్భుతాలకు తావులేదు. కాబట్టి ప్రతిపక్షాలు గతానుభవాలను దృష్టి పెట్టుకుని పార్లమెంటులో వ్యూహాత్మకంగా నడచుకోవాలి. సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. ఇవే చివరి సమావేశాలు కనుక..ఏయే అంశాలను చర్చించగలరో బిఎసిలో నిర్ణయిస్తారు. ఎన్నిరోజులు సమావేశాలు సాగుతాయో తెలుస్తుంది. అందువల్ల పార్లమెంట్ పరిధిలోనే చర్చించడం అన్న విద్యను విపక్షాలు అలవాటు చేసుకోవాలి. గందరగోళం సృష్టించడం, వాయిదాలు పడేలా చేయడం అన్నది అధికార పార్టీకే కలసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే పదేళ్ల మోడీ పాలనలో ఏం అద్భుతాలు జరిగాయ న్నదే ఈ యేడు ప్రజలముందున్న ప్రధాన చర్చగా చూడాలి. ఇక దేశ రాజకీయాలను చూస్తే మోడీ తిరుగు లేని నేతగా ఎదిగారు. అటు దేశంలోనూ..ఇటు బిజెపిలోనూ ఆయనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌తో జతకట్టి మోడీని ఢీకొంటామని సంచి భుజాన సంచీ వేసుకుని బయలుదేరిన నితీశ్ కుమార్ కూడా చాపచుట్టేశాడు. ఈ క్రమంలో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. అధికార సాధనే లక్ష్యంగా రాజకీయ పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయని నితీశ్ కుమార్ నిరూపించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ఇండియా' కూటమికి చెందిన దాదాపు 150 ఎంపీలను బహిష్కరించిన తరవాత ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విపక్షాలు ప్రజా సమస్యల చర్చించడం ద్వారా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. బరితెగించి గొడవ చేయడం ద్వారా సాధించేదేమీ లేదని గత సమావేశాల్లో నిరూపించు కున్నారు. ప్రజల పక్షాన సమస్యలను శాంతియుతంగా చర్చ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది.

అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో దేశమంతా రామనామజపంతో పాటు మోడీ జపం మార్మోగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, మూడోసారి అధికారంలోకి ఎలా రావాలన్న విషయంపైనే కసరత్తు చేస్తున్నారు. అయోధ్యను బహిష్కరించడం ద్వారా విపక్షాలు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయి. అయోధ్య అన్నది ప్రజల సెంటిమెంటుతో కూడుకున్న విషయం గా చూడాలి. అయోధ్యను బహిష్కరించడం ద్వారా మోడీ ప్రతిష్ట పెరిగిందే తప్ప తగ్గలేదు. దాదాపు ఐదు శతాబ్దాల సమస్యకు అదీ భారతీయుల సెంటిమెంటుతో ముడిపడివున్న సమస్యను చులకన చేయడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలో భారీతయుల దృష్టిలో చులకన అయ్యారు. దీనికితోడు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు కూడా ప్రజల్లో ఏహ్యాభావాన్ని కలిగించాయి. రాముడి ప్రాణప్రతిష్ఠ మూలంగా ఏర్పడిన భావోద్వేగాలు అంతా ఇంతా కాదు. అయితే రాజకీయంగా దూసుకుపోతున్న మోడీ కేవలం సెంటిమెంటునే నమ్ముకోలేదు. ఎన్నికల్లో గెలవడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బగొట్టడంతో పాటు వాటిని కకావికలం చేయడంపైనే ప్రధాన దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా సంభవిస్తున్న పరిణామాలను బట్టి చూస్తే మోడీ వ్యూహం ఏమిటో అర్థమవుతుంది. గతంలో బిజెపి అనుసరించిన వ్యూహాలకు మోడీ, అమిత్ షాల గుప్పిట్లో ఉన్న బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలకు తేడా గమనించాలి. వరుసగా మూడోసారి కూడా అధికారం లక్ష్యంగా వారి వ్యూహాలు ఉంటున్నాయి.

మూడు ఉత్తరాది రాష్టాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో విపక్షాల్లో అయోమయం ఏర్పడింది. నితీశ్ కుమార్ వెనకడుగు వేయడానికి ఇదే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. బిహార్ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం, నితీశ్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం

వ్యూహాత్మకంగా జరిగింది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం తర్వాత మోదీ దూకుడుగా వ్యవహరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీలందర్నీ గెంటేసి కీలకమైన బిల్లులను ఇష్టారాజ్యంగా ఆమోదించుకున్నారు. అయినా విపక్షాలు ఏమీ చేయలేకపోయారు. రాహుల్ పాదయాత్రతో ప్రజల్లో బాగా ఇమేజ్ సంపాదించానని సంతోషపడుతున్నారే తప్ప ప్రజల్లో ఉన్న సమస్యలపై చర్చించడం లేదు. తమ పదేళ్ల హయాంలో ఏమేం పనులు చేయలేక పోయామో.. మోడీ పాలనలో ఉన్న సమస్యలేమిటో నిజాయితీగా చర్చించడం లేదు. ఇకపోతే ఇండియా కూటమి నేతలు వివిధ అంశాలపై ప్రజలకు స్పష్టమైన నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశాలు జరుగుతున్న సమయంలో విపక్షాలు ఐక్యతతో ప్రజల సమస్యలను ఏకరువు పెట్టగలగాలి ప్రజలకు విశ్వాసం కలిగించగలగాలి. పార్లమెంటులో సమస్యలపై చర్చ చేయగలగాలి. సభను స్తంభింప చ ఏయడం అన్నది పాతపద్ధతి. సంయమనంతో పార్లమెంట్ పద్ధతుల్లో చర్చలకు దిగాలి. సమస్య ఏదైనా చర్చ జరిగేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. మోడీని లక్ష్యంగా విమర్శలు చేయకుండా మోడీ అనుసరిస్తున్న విధానాలను చర్చ జరిగే కార్యక్రమాలకు పదను పెట్టాలి. అప్పుడే కొంతయినా కదలిక వస్తుంది. కేవలం మోడీని, మతాన్ని తిట్టిపోస్తే ఇంకెంతోకాలం ఈ దేశ ప్రజలు విపక్షాలను నమ్మకపోవచ్చు.

# దేశ రాజకీయాలకు అద్దం పట్టిన బిహార్ పరిణామాలు

- సొంత ఎజెండాతోనే నితీశ్ రాకీయ ప్రయాణం
- బలమైన ప్రతిపక్షంగా ఏర్పడడంలో విపక్షాల నిర్లక్ష్యం
- నేలవిడిచి సాము చేస్తున్న పార్టీల నేతలు



**న్యూఢిల్లీ,జనవరి31 :** బిహార్‌లో జరుగుతున్నపరిణామాలను గమనిస్తే.. దేశ రాజకీయాలకు అద్దం పడుతోంది. దేశంలో మెజారిటీ పార్టీలకు నైతికత, సైద్ధాంతికత నిబద్ధత కానీ లేకుండా పోయాయి. జనతాదళ్ (ఎస్) నేత దేవెగౌడ కూడా నితీశ్‌కు తక్కువేం కాదు. పలుమార్లు ఆ పార్టీ బీజేపీ, కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బిఎస్‌పి చేతులు కలపని పార్టీ అంటూ లేదు. డీఎంకే, అన్నాడీఎంకే కూడా పొత్తులు మారుస్తూ వచ్చాయి. కనుక బిహార్‌లో జరుగుతున్నది ప్రత్యేకమైన విషయంగా చూడాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏది అవసరమో అది ఆచరించడం ఆయా పార్టీల నేతలు అలవర్చుకున్నారు. ఇప్పుడు నితీశ్ కుమార్ కూడా అదే ఆచరించారు. దేశంలో రాజకీయాల ప్రమాణాలు రోజురోజుకూ క్షీణిస్తున్న సమయంలో విలువల గురించి ఆలోచించడం వృధా. అంతమాత్రాన ప్రతిపక్షాలు డీలాపడాల్సిన అవసరం లేదు. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే ఇక ప్రజాస్వామ్యాన్ని మరిచిపోవాల్సిందే అని మల్లికార్జున ఖర్గే చెప్పడం కేవలం ఆయనలోని భయాన్ని సూచిస్తోంది. విపక్షాల్లో ఎంతగా భయం ఉంటుందో సహజంగానే మోడీలోనూ అలాంటి భయాలు ఉండివుంటాయి. మళ్లీ గెలవకపోతే అన్న భయం ఆయనలోనూ వెన్నాడుతుంది. ఎందుకంటే మన ప్రజలు ఎవరినూనా గద్దె దించగలరని నిరూపించారు. అందుకే ఇండియా కూటమి జనతా ప్రయోగం మాదిరి విజయం సాధిస్తుందన్న భయం మోడీలో కూడా ఉండివుంటుంది. అందుకే ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు ఆయన ప్రతి అవకాశాన్ని వినియోగించు కుంటున్నారు. నితీశ్‌ను చేరదీసి ప్రతిపక్షాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారు. ఇండియా కూటమి నుంచి నితీశ్ వైదొలగడం రాత్రికిరాత్రి జరిగిన పరిణామంగా చూడరాదు. ఇదంతా పథకం ప్రకారం జరిగిన కుట్ర అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉంది. దేశ రాజకీయాల్లో బీజేపీ ధాటిని చూసి భయపడిన నితీశ్ తన సీటును పదిలం చేసుకునే క్రమంలో తిరిగి ఎన్డీఏ గూటికి చేరడమే మంచిదని భావించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండానే దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న నితీశ్ కుమార్‌కు రాజకీయాల్లో ఎలా మనుగడ సాగించాలో తెలుసు. ఎమ్మెల్సీగా ఉంటూనే సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రి కాగలిగారు. ఈ రికార్డుతోనే ఆయన తన రాజకీయ జీవిత చరమాంకం ముగియాలని కోరుకుంటున్నారు. బిహార్ రాజకీయాల్లో నితీశ్‌కు ఎంతో కొంత బలం లేకపోతే ప్రతి పార్టీ ఆయనతో చేతులు కలపాలని ఎందుకు అనుకుంటుంది అన్న విషయం కూడా ఆలోచించాలి. 2013, 2017, 2022లో మూడుసార్లు బీజేపీని వదుల్చుకున్నప్పుడు నితీశ్‌ను ఘోరంగా తిట్టిపోసిన ఆ పార్టీ నేతలు నాలుగోసారి 2024లో ఆయనను ఎందుకు అక్కున చేర్చుకున్నారు. బీజేపీ లెక్కల ప్రకారం కోయి, కుర్మీ, ధనుక్ వంటి యాదవేతర ఓట్లలో అత్యధికులు నితీశ్ వైపు ఉన్నారు. 14 శాతం యాదవులను మినహాయిస్తే, మిగిలిన 13 శాతం ఎన్డీఏ వైపు మళ్లించేందుకు బీజేపీ కృషి చేస్తోంది. నితీశ్ చొరవతోనే తొలుత ఇండియా కూటమికి కదలిక ఏర్పడింది. ఒకవైపు ప్రతిపక్షాల అవకాశాలను దెబ్బతీస్తూనే బిహార్‌లో బలోపేతం అయ్యేందుకు నితీశ్‌తో బీజేపీ చేతులు కలిపింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళితులను తన వైపు తిప్పుకునేందుకు మోదీ ఒక పథకం ప్రకారం వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో బీజేపీకి 37.3 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. ప్రతిపక్షాల ఓట్లు చీలిపోవడం ద్వారానే ఆయన విజయం సాధించగలిగారు. 2024 ఎన్నికల్లో మోదీ బీజేపీ 50 శాతం పైగా సాధించాలని పార్టీ నేతలను ఉత్సాహపరుస్తున్నప్పటికీ 63 శాతం బీజేపీ యేతర ఓట్లను చీల్చనిదే అది సాధ్యం కాదని ఆయనకు తెలియనిది కాదు. భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలనైనా ప్రయోగిస్తారు. అవి అప్రజాస్వామికం అన్నది బీజేపీ పట్టించుకోదు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు మోదీ సర్వశక్తులు ఒడ్డుతారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో సాధించలేకపోతోంది. జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చడం ఇప్పుడు కాంగ్రెస్ దోతపైనే ఆధారపడి ఉంది.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# కాలం కలసిరాని నేతలు



**హైదరాబాద్,జనవరి31 :** పదవులు ఊరికే రావు. పైగా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాలంటే ఆషామాషీ కాదు. కష్టపడ్డా.. కొట్లాడినా.. కాసులు పోగొట్టుకున్నా అదృష్టం కూడా ఉండాలి. బహుశా అది లేకే.. ఆ ముగ్గురు నేతలకు పదవులు అందని ద్రాక్షగా మారాయనే టాక్ వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ కోదండరాం క్రియాశీలకంగా వ్యవహరించారు. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. దశలవారీగా ఉద్యమాలు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారు. ఉద్యమ సమయమంతా బీఆర్ఎస్‌కు అనుకూలంగా కేసీఆర్ వెంటే నడిచారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక.. కోదండరాంను పక్కన పెట్టారు. ఎలాంటి పదవులు దక్కక పోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. కోదండరాంను రాజ్యసభకు పంపి స్తారని లేందంటే ఎమ్మెల్సీగా చేసి మంత్రి పదవి ఇస్తారని ఇలా రకరకాల ప్రచారం జరిగింది. కానీ అవేవీ జరగలేదు. పైగా కేసీఆర్‌కు కోదండరాం మధ్య గ్యాప్ పెరిగింది. ఆ తర్వాత తెలంగాణ జన సమితి పేరుతో పార్టీ పెట్టారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రభుత్వం నామినేట్ చేసింది. కోదండరాంను ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదముద్ర వేశారు. ఇక ప్రమాణమే

ఆలస్యం అనుకున్నారంతా. కానీ అంతలోనే హైకోర్ట్ ట్విస్ట్ ఇచ్చింది. ఎమ్మెల్సీల నియామకంపై బీఆర్ఎస్ నేత శ్రవణ్ హైకోర్టులో సవాల్ చేశారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై విచారణ తేలే వరకు ఎమ్మెల్సీల నియామకాలు ఆపాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. యథాతథ స్థితిని కొనసాగించాలంటూ ఆదేశాలిచ్చింది. దీంతో పదవి ఇలా వచ్చినట్టే వచ్చి అలా అగిపోయింది. వ్యక్తిగత హోదాలో ప్రజల కోసం పోరాడిన కోదండరాంను.. పదవి ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. అలాగే కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌కి దురదృష్టం నీడలా వెంటాడుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి సీటు అద్దంకి దయాకర్ ఆశించారు. అక్కడ శామ్యూల్‌కి అధిష్టానం టికెట్ కేటాయించింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు ఇస్తామని దయాకర్‌కి హామీనిచ్చింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్‌కు ఛాన్స్ ఇస్తారని అనుకున్నారు. కానీ, చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం మరొకరికి ఛాన్స్ ఇచ్చింది. పదవి వచ్చినట్టే వచ్చి చేజారింది. అదృష్టం కూడా కలసి రాలేదు. దాసోజు శ్రవణ్.. నల్గొండ జిల్లాకు చెందిన నేత. తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, విద్యావేత్త, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయి. మేధావిగా పేరుంది. మంచి వాక్చాతుర్యం, ప్రతిపక్షాలకు కౌంటర్ ఇవ్వడం, మీడియా డిబేట్‌లో పార్టీ గళం వినిపించేవారిలో దాసోజు ముందు వరుసలో ఉంటారు. ప్రజా రాజ్యం, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో పని చేసిన శ్రవణ్.. తిరిగి బీఆర్ఎస్‌లో చేరికతో ఎమ్మెల్సీ అవకాశం అందిపుచ్చుకున్నారు. ప్రజారాజ్యం పార్టీలో వ్యవస్థాపక పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, అధికారిక ప్రతినిధిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుడిగా, బీఆర్ఎస్ తరపున అపెక్స్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. అయితే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయడంతో ఫుల్ ఖుషీ అయ్యారాయన. అయితే గవర్నర్ కోటా కింద ప్రతిపాదించిన శ్రవణ్‌ను తమిళి సై తిరస్కరించారు. సాహిత్యం, వైజ్ఞానిక శాస్త్రం, కళలు, సమాజ సేవ రంగాల్లో అనుభవం లేదని శ్రవణ్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి నోచుకోకుండాపోయారు. ఇకపోతే ఎన్టీఆర్ సిఎంగా ఉన్న సమయంలో సీతాఫల్ మండికి చెందిన నేత నోముల ప్రకాశ్‌కు టిడిపి టిక్కెట్ ఖరారు అయ్యింది. కానీ అర్ధరాత్రి మోహన్‌బాబు రంగప్రవేశ్ చేసి ఆ టిక్కెట్‌ను తలసానికి ఇప్పించారు. తలసాని దశ తిరిగి అప్రతిహతంగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. నోముల ప్రకాశ్ అడ్రస్ లేకుండా పోయారు. తెల్గీ స్టాంపుల కుంభ కోణంలో ఇరుక్కుపోయిన కృష్ణయాదవ్ తిరిగి ప్రస్థానం ప్రారంభించినా అదృష్టం కలసి రావడం లేదు. మొన్నటి ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి ఓటమి పాలయ్యారు. ఇలా ఎందరినో దురదృష్టం వెన్నాడుతూనే ఉంది.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థులు మార్పు
- అభ్యర్థుల మార్పులో నిరంకుశంగా వెళుతున్న జగన్



**అమరావతి,జనవరి31 :** వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా తాడేపల్లికి ఎమ్మెల్యేలను పిలుపించుకొని మాట్లాడుతున్నారు. టికెట్ ఇవ్వని నేతలకు సర్దిచెబుతున్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ ఎందుకు ఇవ్వడంలేదో వివరిస్తున్నారు. పార్టీ కోసం పని చేయాలని, భవిష్యత్ లో మంచి అవకాశాలు కల్పిస్తామని జగన్ హామీ ఇస్తున్నారు. పార్టీ నేతలతో పాటు ఇంటెలిజెన్స్ నుంచి రహస్య రిపోర్టులు తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. సర్వే రిపోర్టుల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. హుకుంపేట జడ్పీటీసీ రాగం మత్స్యలింగంను అరకు అసెంబ్లీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖరారు చేశారు. అరకు సిటింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ స్థానంలో అరకు ఎంపీ మాధవిని సమన్వయకర్తగా నియమించారు. దీనిపై స్థానిక నేతలు, కార్యకర్తలు... ఆమె ఎక్కడకు వెళ్లినా నిరసనలకు దిగుతున్నారు. మాధవికి వ్యతిరేకంగా, ఫాల్గుణకు అనుకూలంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. వైసీపీ శ్రేణుల నిరసనలతో అలర్టయిన హైకమాండ్.... తాజాగా గొడ్డేటి మాధవిని తప్పించింది. అసెంబ్లీ అభ్యర్థిగా రాగం మత్సలింగంను ప్రకటించింది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, గొడ్డేటి మాధవి పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. మత్స్యలింగాన్ని ప్రకటించడంపై సిట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆందోళనకు దిగారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాధవికి సీటు కేటాయించిన సమయంలో నియోజకవర్గం మొత్తం పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. అనంతగిరి,డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు మండలాల్లో మాధవికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. స్థానికేతరాలైన మాధవి వద్దు.. స్థానికులే ముద్దు అని నినాదాలు చేస్తూ అరకులోయలో అంబేడ్కర్ విగ్రహం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు పార్టీ స్థానిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగుడ, పెదబయలులో ఆందోళనలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరకు అసెంబ్లీ టికెట్‌పై పునరాలోచించి స్థానికుల్లో ఎవరికైనా టికెట్ కేటాయించాలని కోరారు. పెదబయలు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైసీపీ మండల నాయకులు నిరసన చేశారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎంపీ మాధవిని నియమించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మాధవి ఏనాడూ స్థానిక నేతలను కలవలేదని, కనీసం అరకులో అభివృద్ధి చేయలేదన్నారు. అధిష్ఠానం పునరాలోచించి స్థానికులకు టికెట్ కేటాయిస్తే అందరం సమష్టిగా గెలిపించుకుంటామన్నారు. స్థానికులకు టికెట్ కేటాయించకపోతే నియోజకవర్గంలోని వైసీపీ నాయకులంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హైకమాండ్ ను హెచ్చరించారు. స్థానికుల్లో ఏ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చినా తామంతా పని చేస్తామని స్పష్టం చేశారు.

# ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు



సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ – 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా – ఉక్రెయిన్, ఇజ్రాయెల్ – పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

prajamantalau daily pages (01-02-24)f_times of varha main (13-2).qxd 2/1/2024 5:49 AM Page 4



## అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించిన 1104 యూనియన్



**కోరుట్ల జనవరి 31 (ప్రజా మంటలు :** 75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన కైరం కొండ ప్రసాద్, పుప్పాల రాములను రాంశకవ సీఎండీ కరుణాటి వరుణ్ రెడ్డి, జగిత్యాల జిల్లా కలెక్టర్ల యాస్మిన్ భాషా చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, అవార్డు పొందిన సందర్భంగా మెట్పల్లి డివిజన్ లోని సబ్ డివిజన్ లో, డివిజన్ అధ్యక్షులు మునుగురి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లక్కంపల్లి సురేష్ ఇతర ఉద్యోగులు అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మహేష్ ,సాంబమూర్తి తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ రవి సబ్ డివిజన్ సెక్రెటరీ అవధూత సురేష్ అంజనీ ప్రసాద్ తో పాటు సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్, సర్కిల్ సహాయ సెక్రెటరీ నాగరాజ్ జేఏవోలతో పాటు సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లారంలో లెప్రసిపై అవగాహన, ప్రతిజ్ఞ





**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజా మంటలు) :** మండలంలోని మల్లారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ఏఎన్ఎం మహమ్మద్ శుక్ర ఆధ్వర్యంలో లెప్రసీపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో లెప్రసీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గీత, గ్రామ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతరాజు, కార్యదర్శి రాజు, ఆశ కార్యకర్తలు ఎలిషా, భాగ్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధి



### నేను ఎల్లప్పుడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా...

### నా గెలుపుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : కడియం శ్రీహరి

**వేలేరు జనవరి 31 (ప్రజామంటలు) :** వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎం.పీ.పీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో గతంలో ఎన్నడూ జరుగని అభివృద్ధి పల్లె ప్రగతితో జరిగిందని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని, ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ప్రతి గ్రామంలో త్రాగు నీటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. విధి నిర్వహణలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ప్రతి 3 నెలలకొకసారి సర్వసభ్య సమావేశాల ఏర్పాటు తప్పని సరిగా ఉంటుందన్నారు. వేలేరు మండల ఆఫీస్ కార్యాలయం (కాంప్లెక్స్) నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మండల స్థాయి అధికారులంతా విస్తృతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయి సమాచారంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం చూసుకుంటే హామీలన్నీ నెరవేర్చే అవకాశం లేదన్నారు. నాకున్న అనుభవంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. సర్పంచుల పదవీకాలం ఈ నెలతో ముగియనుండడంతో సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ సుధీర్ కుమార్, స్థానిక జడ్పీటిసి, ఎం.పీ.పీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, ఎంపీడీఓ, స్థానిక ఎమ్మార్వో, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గడిచిన 30 రోజులో మద్యం సేవించి వాహనలు నడిపిన 1044 మంది పై కేస్ లు నమోదు



**జగిత్యాల జనవరి 31(ప్రజా మంటలు) :** గడిచిన 30 రోజులో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 1044 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగింది అని ఇందులో 334 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా రూ.3,19,500 ల జరిమానలు విధించడం జరిగింది ని ఎస్పీ గారు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304- కేసు లు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు , ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

### టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి



**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు) :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ ద్వితీయ రాష్ట్ర, విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముల్కనూర్, భీమదేవరపల్లి, వంగర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఉపాధ్యాయులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, అంతరాలు లేని విద్య ప్రభుత్వ బాధ్యత, ప్రజల హక్కు అనే ప్రధాన అంశం ఎజెండాగా ఈ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ఫాసిజం బుద్ధి జీవుల పాత్ర, మహిళలు స్థితిగతులు, అసమాన సమాజంలో సమానమైన విద్య తదితరాంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ బుర్ర రమేష్, చందన చక్రవర్తి, ఏ నరసింహారెడ్డి తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నారన్నారన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల రాజేంద్రం, బత్తిని శ్రీదేవి, జిల్లా కార్యదర్శి పూదరి రమేష్, భీమదేవరపల్లి మండల టిపిటిఎఫ్ అధ్యక్షులు కాలేసి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగు శంకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రభావతి, ప్రకాష్ రావు, ప్రభాకర్, స్వరూప, పరమేశ్వర్, శ్రీకాంత్, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, ఎల్లయ్య, స్టాలిన్ తదితరులు హాజరయ్యారు.

# మెదక్ జిల్లాను గద్దర్ జిల్లాగా మార్చాలి

### ట్యాంక్ బండుపై కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి - డ్యాగల సారయ్య



**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు) :** నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం సమాజ శ్రేయస్సు కోసం పని చేసిన ప్రజాయుద్ధనౌక కామ్రేడ్ గద్దర్ జన్మస్థలం మెదక్ జిల్లాను గద్దర్ జిల్లాగా ఏర్పాటు చేయాలని జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమాజంలో పేరుకుపోయిన అవినీతి, అన్యాయాలను, అణిచివేతను, దోపిడీ, కుల వివక్ష, బానిస బతుకులు, పేదరికం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, బాల కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడీ, మద్యపాన నిషేధం లాంటి అనేక అంశాలను రూపుమాపడానికి తనకున్న కళ ద్వారా కాలుకు గజ్జగట్టి దేశవ్యాప్తంగా ప్రజా పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడు గద్దర్ అని కొనియాడారు. 1997లో పోలీస్ కాల్పుల్లో ఒక తూటా వెన్నుముకలో ఉన్నప్పటికీ సమాజమే జీవితముగా, పోరాటమే ఆయువుగా అలుపెరగని పోరాటం చేసిన గద్దర్ గుర్తుగా జిల్లా పేరు నామకరణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కండే సుధాకర్, ఊస కోయిల ప్రకాష్, కండె రమేష్, స్టాలిన్, తూముల సదానందం, రేణికుంట్ల బిక్షపతి, నాగిళ్ల చందర్, తాళ్లపల్లి మధుకర్, అంబాల చక్రపాణి, కండె చక్రపాణి, కదారి బాబు, తాళ్లపల్లి ఐలయ్య, సురేష్, బొల్లంపల్లి ప్రకాష్, మాడుగుల ప్రభాకర్, మాడుగుల గోపి, కొమ్ముల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్ర దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై అనుమల్ల నరేష్



**గొల్లపల్లి జనవరి 31(ప్రజా మంటలు) :** గొల్లపల్లి మండల కేంద్రం లోబుధవారం ఎస్సై అనుమల్ల నరేష్ కుమార్ ముద్ర దినపత్రిక-2024నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణన కార్యక్రమంలో అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ముద్ర దిన పత్రిక ప్రజల అభిమానాన్ని ఆదరణను చురగొన్నదని అన్నారు. ముద్ర పత్రిక యాజమాన్యాన్ని సిబ్బందిని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర ప్రజల మధ్య కీలకమైందని వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని తెలిపారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు . ముద్ర దినపత్రిక పక్షపాత ధోరణి లేకుండా సమన్వయం పాటిస్తూ ప్రజలకు అత్యంత వేగంగా వార్తలు అందించడంలో పతాక శీర్షికన నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజెఫ్ మండల పాత్రికేయులు జంగిలి సత్యం, నరసాపురం రవీందర్ ,అంకం భూమయ్య, మద్దెలగోవర్ధన్,మద్దూరి నవీన్, అనిల్,పుప్పాల మైపాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు నుండి మున్సిపల్ డబ్బులు రికవరీ చేయాలి

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్



**కోరుట్ల జనవరి 31(ప్రజా మంటలు) :** కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అక్రమంగా మున్సిపల్ సిబ్బందిని గత పది సంవత్సరాలుగా తన సొంత అవసరాల కోసం ఉపయోగించుకుంటూ, ఇళ్లలో వ్యకిగత పనులు చేయించుకుంటు న్నాడని వారు మున్సిపల్ ఉద్యోగులు కానీ వారికి ప్రభుత్వ ఖజానా నుండి జీతాలు చెల్లిస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యేగా పనిచేసిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపాలిటీకి హేందిన 6గురు సిబ్బందిని తన వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుం టున్నారని, దీనికోసం ప్రభుత్వ ఖజానా నుండి ఇప్పటివరకు కోటి 8 లక్షల రూపాయలు చెల్లించారని,ఇది దారుణమన్నారు. ఒకవైపు పారిశుద్ధ్య లోపంతో సీజనల్ వ్యాధులు వస్తుంటే సిబ్బందిని తన సొంత అవసరాల కోసం విని యోగించడం ఎంతవరకు సమంజసం అని జువ్వాడి కృష్ణారావు నిలదీశారు ఆరుగురు సిబ్బందికి నెలకు 15000 చొప్పున ఒక కోటి 8 లక్షల రూపాయలు ఈరోజు వరకు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించారని ఈ కోటి ఎనిమిది లక్షల రూపాయలు స్థానిక మాజీ ఎమ్మెల్యేవిద్యాసాగర్ రావు నుండి రికవరీ చేసి కోరుట్ల మునిసిపాలిటీలకు జమ చేయాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి దిలీప్ ఇంద్రాల హరీష్ సైదు గంగాధర్ తెలు రాజ్ కుమార్ తదితరులున్నారు.

## జ్ఞానవాపి మసీదులో పూజలకి కోర్టు అనుమతి హిందువుల విజయం



**జనగామ జనవరి 31(ప్రజా మంటలు) :** జ్ఞానవాపి మసీదులో హిందువులు పూజలు చేసేకునేందుకు కోర్టు అనుమతి ఇవ్వడం సంతోషంగా ఉందని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు చుంచు శ్రీకాంత్ అన్నారు. ఈసందర్భంగా ఆయన బుధవారం జనగామలో మాట్లాడారు. మసీదు కింద ఆలయం ఉన్నది నిజమేనని, ఆలయాన్ని కూలగొట్టే మసీదును నిర్మించినట్లు అధికారులు చేసిన సర్వేలో తేలిందనీ. మసీదు కింద హిందువు దేవుళ్ల విగ్రహాలు, శాసనాలు సైతం లభ్యం అయ్యాయని,ఈ క్రమంలో పూజలకి కోర్టు అనుమతి ఇవ్వడం హిందువుల విజయమన్నారు. అలాగే హిందూల తరపున న్యాయవాది విష్ణు జైన్ కి శ్రీకాంత్, రాజు, వినయ్, విగ్నేష్ పటేల్,కార్తి, మింటు, అరుణ్.అన్న ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి ఎనలేనిది

### జడ్పీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్





**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు) :** ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న మండలంలోని సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ లను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జెడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ నెలాఖరుతో సర్పంచుల పదవి కాలం పూర్తవుతున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్ హయాంలో ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. గ్రామాల ప్రగతిలో సర్పంచులు ఈ ఐదేండ్లు నిర్విరామంగా కృషి చేశారని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఎంపీఓ రవీందర్, ఏఈ రాజమల్లారెడ్డి, ఏపీవో కుమారస్వామి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి, ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య లతో పాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకున్న యువకుడు





**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు) :** అనారోగ్య కారణాలతో ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ రాజు అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడి భార్య సబిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి భార్య సబిత తెలిపిన కథనం ప్రకారం, రాజు గత కొంతకాలంగా మానసికంగా, అనారోగ్య కారణాలతో భాదపడుచున్నాడని, ఆరోగ్య విషయంలో మనస్తాపం చెంది జనవరి 25 న, ఇంట్లో ఎవరూ లేని సమయంలో నిద్ర మాత్రలు మింగినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే ముల్కనూర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ పరిశీలించి, మెరుగైన వైద్యంకొరకు వరంగల్ కు తీసుకు వెళ్ళమని సూచించగా, హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ, బుధవారం మృతి చెందినట్లు ఆమె తెలిపినారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు.

# పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్ కుమార్



**జనగామ జనవరి 31(ప్రజా మంటలు) :** జనగామ పట్టణంలోని కుర్మవాడ 21, 23 వార్డుల్లో శానిటేషన్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెహ్రూ పార్క్ వద్ద ఉన్న స్మశాన వాటికలో గల చెత్తను తొలగించాలన్నారు. రోడ్లపై మూత్ర విసర్జన చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే వారికి 500 రూపాయల పెనాల్టీ విధించారు. ఈ మేరకు టాయిలెట్లను ఉపయోగించాలని ప్రజలందరినీ కోరారు. అదే విధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ నగర్ లోని నర్సరీలను, పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రహ్మణ, గౌడ సంఘ నూతన భవనాలు ప్రారంభం



**జగిత్యాల జనవరి 31(ప్రజా మంటలు) :** రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఎస్ డిఎఫ్ నిదులు 2.50 లక్షలతో విశ్వబ్రాహ్మణ సంఘం ,ఎల్లమ్మ ఆలయం వద్ద సి డి పినిదులు 6.50 లక్షలతో నిర్మించిన గౌడ సంఘం నూతన భవనాలను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ ,ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గీతా కార్మికుల వృత్తి నిత్యం కత్తి మీద సాము లాంటిదని, హరిత హరం కో ఈత,తాటి, గిరిక తాటి మొక్కలు నాటి గీతా కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడం జరిగిందని అన్నారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారని, గ్రామంలో నిరుపేదల కోసం డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేయటం జరిగిందని,కుల సంఘాలు భవనల కు,రహదారులకు,పాటశాల కు,బతుకమ్మ ఘాట్ లకు ఇలా అనేక కార్యక్రమాలకు నిదులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పార్టీ లకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,సర్పంచ్ సరోజన మల్లారెడ్డి,ఎంపీటీసీ మహేష్,ఉప సర్పంచ్ చంద్రయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు గంగారెడ్డి,నాయకులు తిరుపతి గౌడ్,మల్లేశం గౌడ్,రాజీ రెడ్డి,గంగారాం,హరీష్, మాజీ ఎంపీటీసీ లు కుడుకల లక్ష్మణ్,రాజ నర్సయ్య, ఏ ఈ రాజ మల్లయ్య ,నాయకులు, అధికారులు,కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ధర్మశాల భూమి లీజు బహిరంగ వేలం



**జగిత్యాల జనవరి 31( ప్రజా మంటలు) :** పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయము ధర్మశాల కు సంబంధించిన సర్వేనెంబర్ 171 నందు సుమారు విస్తీర్ణం రెండు ఎకరాల భూమిలో ఒక సంవత్స ర కాల పరిమితితో తేదీ :01/04 /2024 నుండి 31/03/2025 వరకు వివిద ఎగ్జిబిషన్, సర్కస్ నిర్వహణ నిమిత్తం లీజుకు ఇచ్చుటకు గాను సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం తేదీ: 31/01/2024 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్ర శేఖర్ పర్య వేక్షణలో సదరు దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన్నటు ఆలయ ఈఓ పి.వేణుగోపాల్ తెలిపారు. ఆయన ఈఓ మాట్లాడుతూ ఇట్టి టెండర్‌లో అధికముగా పాట రూ.18,05,005/- లు రాగా ఇట్టి హెచ్చు పాట దేవాలయము నకు గత సంవత్స రము ఆగస్టు నెల లో నిర్వహించిన టెండర్ ను పొలిచి చూడగా హెచ్చు పాట దేవాలయమునకు లాభా దాయకము కాదు అని భావించి ఉప కమిషనర్ వరంగల్ గారి మరియు పరివేక్షణ అధికారి సూచనల మేరకు వాయిదా వేసిన్నటుతిరిగి వేలం ప్రకటన విడుదల చేస్తామని ఈఓ తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ బి.ఎడ్ కళాశాలలో బోధకుడిగా డాక్టర్ పడాల తిరుపతి




**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు) :** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో వృక్ష శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ పడాల తిరుపతిని సమీకృత బి.ఎడ్ కళాశాల నాలుగు సంవత్సరాల డిగ్రీ (ఇంటిగ్రేటెడ్) టీచర్ ఎడ్యుకేషన్ కార్యక్రమ సమన్వయకర్తగా డాక్టర్ పడాల తిరుపతిని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నియమించాడు. దీనిని అనుసరించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేటలో వారానికి మూడు రోజులు ఆన్ డ్యూటీ బేసిస్ లో పని చేయుటకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ విద్యాశాఖ కమిషనర్ గారి ఆదేశానుసారం బుధవారం విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నత విద్యలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందిస్తూ రెండు కళాశాలల అభ్యున్నతికి పాటుపడాలని, ఛాత్రోపాధ్యాయులలో ఉపాధ్యాయ మేలుకువలు, నైపుణ్యాలను పొందించి, పెంపొందించి మంచి విలువలతో కూడిన ఉపాధ్యాయులను తయారు చేయాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి చంద్రయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మసురు సుల్తానా, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హరి జియోతికౌర్, టాప్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం సత్య ప్రకాష్, అకాడమిక్ కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిలక్ష్మి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ ఏ శంకరయ్య, డాక్టర్ కిరణ్ మై, శ్రీమతి టి స్వరూప రాణి, జి మానస, శ్రీనివాస్, ఎం ఏ రహీం, నవీన్, తిరుపతి, సత్యం, సునీత, సంగీత, వీణ, బత్తుల నరసయ్య తదితర అధ్యాపకులు వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రనౌట్ చేయకుండా బిత్తిరి చూపులు..

## సోషల్ మీడియాలో ఫన్నీ రియాక్షన్‌లు

సోషల్ మీడియాలో ఒక వీడియో మరింత వైరల్ అవుతోంది. ఈ వైరల్ అవుతున్న వీడియో భారతదేశంలోని స్థానిక టోర్నీకి సంబంధించినది. ఈ వీడియోలో ఓ అరుదైన సన్నివేశం కనిపించింది. షాట్ ఆడిన తర్వాత బ్యాట్స్‌మన్ పరుగుల కోసం పరిగెత్తాడు. ఫీల్డింగ్ జట్టు బ్యాట్స్‌మెన్‌ను రనౌట్ చేసే అవకాశం ఉంది. కానీ, ఫీల్డింగ్ జట్టు రనౌట్ చేయలేకపోయింది. త్రో వికెట్ కీపర్‌కు వచ్చింది. ఆ సమయంలో ఇద్దరు బ్యాట్స్‌మెన్ ఒకే ఫీల్డ్‌లో ఉన్నారు. ఆ తర్వాత కీపర్ బంతిని బౌలర్ వైపు విసిరాడు. కానీ, అప్పటికే బ్యాట్స్‌మెన్ తన క్రీజును పూర్తి చేస్తాడు. ఇంతలో అక్కడ ఓ వింత కనిపించింది. డగౌట్ నుంచి మరో బ్యాటర్ క్రీజులోకి ఎంటర్ అయ్యాడు. ఇది చూసిన వారంతా షాక్ అవుతున్నారు.

# బీ.ఎస్.ఎన్.ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశం



**సికింద్రాబాద్ జనవరి 31 ( ప్రజామంటలు) :** సికింద్రాబాద్ కవాడిగూడ బీ.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. వాలంటీర్ రిటైర్ మెంట్ స్కీం (వీ.ఆర్.ఎస్ ) తీసుకొని నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ ఈసందర్భాన్ని పురస్కరించుకొని, పలు అంశాలపై చర్చించారు. తమ ఉద్యోగ పదవీకాలంలో బీ.ఎస్.ఎన్.ఎల్ కస్టమర్లకు ఇచ్చిన సర్వీస్ సేవలను వారు ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే పరస్పరం యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీ.ఎస్.ఎన్.ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్, ఎం.మోహన్ దాస్, జీపీ శ్రీనివాస్, చంద్రమోహన్, ఆనంద్ కుమార్, సత్యనారాయణ, నరసింహారెడ్డి, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో , కాంస్య, రజత పతకాలు సాధించిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు




**కోరుట్ల జనవరి 31(ప్రజా మంటలు) :** మంచిర్యాల జిల్లాలోని పద్మనాయక గార్డెన్ లో తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఈ నెల 28న మంచిర్యాల లో నిర్వహిం చడం జరిగినది ఈ కరాటే పోటీల్లో కటాస్, కుమ్మిటి విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (3) రజత పతకం, కుందారపు బన్నిధర్ కాంష్య పతకం షణ్ముఖ తేజ (8 ) రజత పతకం సాధించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి మరియు ఆత్మరక్షనకు కరాటే లాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను మరియు కోచ్ అల్లె రమేష్‌ని సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ

**రాయికల్ జనవరి 31 ( ప్రజామంటలు) :** రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో పద్మనాయక సంఘంలో నూతన బోరును ప్రారంభించారు. గ్రామంలోని తెలుగువాడ, అత్తినేని వాడ, ఎంబారివాడ, మందాటి నుండి 53 కెనాల్ వరకు ఫార్మేషన్ రోడ్డు మరియు పలు వార్డులలో రోడ్లు డ్రైనేజీల దాదాపు 40 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ , గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, పురోహితులు వినయ్ వార్డు సభ్యులు వాసు , సురేష్, ఎండి ముజాజ్, దేవి, అనిత స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫేస్ బుక్ మిత్రుల ఔదార్యం.. క్యాన్సర్ బాధితుడికి 1.17 లక్షల సాయం

(రామ కిష్టయ్య సంగన భట్ల)



**దర్మపురి జనవరి 31(ప్రజా మంటలు) :** ఒకవైపు కుటుంబాన్ని పోషించడం ఇబ్బందికరంగా ఉన్న ఒక ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ కు, విధి వక్రించి క్యాన్సర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న దుస్థితిలో సదరు బాధితుడికి ఫేస్ బుక్ మిత్రులు స్పందించి రూ. 1.17 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ , చాలీచాలని ఆదాయంతో భార్య ఇద్దరు పిల్లల్ని పోషిస్తున్నాడు. దురదృష్టవశాత్తు రఫీక్ ఐదు నెలల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడంతో గొంతు క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయింది. వైద్య ఖర్చులకు, మందులకు డబ్బులు లేకపోవడంతో ఆరిఫ్ దినస్థితిని అక్కడి మిత్రుల ద్వారా తెలుసుకున్న ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి బాధితుడి కుటుంబానికి సాయం చేయాలని కోరుతూ జనవరి 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేయడం జరిగింది. ఫేస్బుక్ పోస్టుకు స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు రాఫీక్ బార్య షకీరా భాను బ్యాంకు ఖాతాకు రూ. 1.17 లక్షలు విరాళాలు పంపించారు. ఫేస్ బుక్ మిత్రుల ఔదార్యానికి బాధితుడు కృత్ణతలు తెలిపాడు.

# జంతువుల పట్ల ప్రతి ఒక్కరు కరుణతో ఉండాలి

## జిల్లా పశువైద్యాధికారి వెంకట నారాయణ



**ధర్మసాగర్ జనవరి 31 (ప్రజా మంటలు) :** జంతువుల పట్ల ప్రతి ఒక్కరు కరుణతో ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి వెంకట నారాయణ అన్నారు. బుధవారం జంతు సంరక్షణ పక్షోత్సవాల సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ భూమయ్య ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పక్షులు, జంతువులు వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. జంతువులను హింసించడం నేరమని, జంతువులను హింసిస్తే కఠిన చర్యలు వుంటాయాని అన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏడీ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వినయ్, పాఠశాల హెచ్‌ఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ అరెస్ట్ రిమాండ్

## ఓ మహిళపై దురుసుగా ప్రవర్తించడంతో కేసు నమోదు



**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు) :** వంగర పివి నగర్ చెందిన మంచాల సదానందం (42) పై రౌడీ షీటర్ కేసు నమోదు చేసినట్లు వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం వంగర గ్రామంలో కూరగాయల సంతలో ఓ మహిళను విచక్షణ రహితంగా బూతులు తిట్టి, మీద చెయ్యి వేసి లాగిన ఘటనలో మహిళా ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. రౌడీషీటర్స్ ఎవరైనా పంచాయతీలలో పెద్దమనిషి తనం చేసినా, సెటిల్మెంట్స్ కానీ, బెదిరింపులకు పాల్పడిన, మహిళలపై దురుసుగా ప్రవర్తించిన సహించేది లేదని హెచ్చరించారు. పీడీ యాక్ట్ పెట్టి అరెస్టు చేస్తామన్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



**జగిత్యాల జనవరి 31 ( ప్రజామంటలు) :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఫిబ్రవరి1వ తేది నుండి 29 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# అవిశ్వాస తీర్మానంపై నోటీసులు జారీ

**రాయికల్ జనవరి 31(ప్రజా మంటలు) :** రాయికల్ మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసం పై తేదీ 16.02.24 ఉదయం 11 గం.లకు మున్సిపల్ ఆఫీసులో అవిశ్వాసం పై ప్రత్యేక సమావేశం నిర్వహించుటకు గా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కౌన్సిలర్ లకు నోటీస్ లను అందించామని కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.

# ఏడీఈ ఆపరేషన్ గా జవహర్లాల్ నాయక్ బాధ్యతల స్వీకరణ



**జగిత్యాల జనవరి 31(ప్రజా మంటలు) :** జగిత్యాల ఏ డిఈ ఆపరేషన్ టౌన్ ఎన్ చంద్రకాంత రావు స్థానంలో బి జవహర్లాల్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్ చంద్రకాంతరావు ఏడిఈ ఎస్పి యం గా కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు.

prajamantalau daily pages (01-02-24)f_times of varha main (13-2).qxd 2/1/2024 5:49 AM Page 6



# టీమిండియాకు ఓపెన్ వార్నింగ్ ఇచ్చిన ఇంగ్లండ్




తొలి టెస్టులో దాదాపుగా ఓడిపోయే గేమ్‌ను గెలిచిన బ్రిటీష్ జట్టు.. రెండో టెస్టుకు ముందు భారత జట్టుకు ఓపెన్ వార్నింగ్ విసిరింది. వాస్తవానికి ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 2 నుంచి విశాఖపట్నంలో భారత్-ఇంగ్లండ్ మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. ఇక్కడి పిచ్ హైదరాబాద్ కంటే ఎక్కువ మలుపులు చూడగలదని అభిప్రాయపడ్డారు. దీనిపై ఇంగ్లండ్ టీమ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కీలక ప్రకటన చేశాడు.ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ఇప్పుడు రెండో టెస్టు మ్యాచ్ పిచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. విశాఖపట్నంలోని మైదానం సాధారణంగా భారీ స్కోర్‌లకు ప్రసిద్ధి చెందింది. అయితే, గత కొంతకాలంగా ఇక్కడ కూడా స్పిన్నర్ల ఆధిపత్యం ఉంది. పరిస్థితులు పూర్తిగా స్పిన్నర్లకు అనుకూలిస్తే, బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లందరితో కలిసి వెళ్లేందుకు తమ జట్టు వెనుకంజ వేయదని మెకల్లమ్ చెప్పుకొచ్చాడు. ఇటువంటి పరిస్థితిలో, షోయబ్ బషీర్ రెండవ టెస్ట్ మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశం పొందవచ్చు.మెకల్లమ్ ఈ ప్రకటనతో ఇంగ్లండ్ జట్టు ఎటువంటి ఫాస్ట్ బౌలర్ లేకుండానే రెండవ టెస్ట్‌లో ప్రవేశించగలదని భావించవచ్చు. అంతకుముందు హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో బ్రిటీష్ జట్టు అడుగుపెట్టింది.ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ మాట్లాడుతూ, "మొదటి టెస్టులో చూసినట్లుగా సిరీస్ పురోగతిలో వికెట్లు తిరుగుతూ ఉంటే, అప్పుడు మేం స్పిన్నర్లందరితో ఆడటానికి వెనుకాడం. బషీర్ అబుదాబిలో మాతో ఉంటాడు. నేను శిబిరంలో ఉన్నాను. అతను తన నైపుణ్యాలతో మమ్మల్ని ఆకట్టుకున్నాడు. అతను సులభంగా సమూహంలో భాగమయ్యాడు. అతని చిన్న వయస్సు, తక్కువ ఫస్ట్-క్లాస్ అనుభవం ఉన్నప్పటికీ, అతనిలో ఉత్సాహానికి ఎలాంటి లోటు లేని ఆటగాడు" అంటూ తెలిపాడు.కెప్టెన్ బెన్ స్టోక్స్ అనుభవం లేని బౌలర్లను అద్భుతంగా ఉపయోగించాడని మెకల్లమ్ ప్రశంసించాడు. టామ్ హార్ట్లీని తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్స్ స్వేచ్ఛగా ఆడి, పరుగులు సాధించారు. అయితే అతను రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. మెకల్లమ్ మాట్లాడుతూ, అతనికి ఫస్ట్ క్లాస్ అనుభవం అంతగా లేదని, బహుశా అతను ఎంపిక పరంగా కొంచెం బలహీనంగా ఉన్నాడని చెప్పాడు. కానీ, ఊహించని షాక్ ఇచ్చాడని తెలిపాడు. "కెప్టెన్ వాళ్లను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు. అతను స్పష్టంగా మాకు టెస్ట్ మ్యాచ్ గెలిచి చూపించాడు. ఇది అద్భుతమైన కెప్టెన్సీకి ఒక ఉదాహరణ. ఇది హార్ట్లీకి మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికీ పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామనే సందేశం ఇస్తున్నాం. మైదానంలో స్వేచ్ఛగా ఆడండి" అంటూ కోచ్ ప్రకటించాడు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి రమేష్



**ఎల్కతుర్తి జనవరి 31 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండలం లోని కోతుల నడుమ గ్రామంలో ఇటీవల మరణించిన తిరుపతి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పమర్శించి సానుభూతి వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం పంపిణీ తో పాటు ఆర్థిక సాయం అందజేయడమైనది కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మండలంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాజీ వార్డు సభ్యులు అంబాల స్వామి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల చైతన్య మరియు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయినపల్లి బాపురావు ఎర్రోళ్ల వేణు రాకేష్ గౌడ్ రాజేష్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సన్మానం



**మల్లాపూర్ జనవరి 31 (ప్రజా మంటలు) :** కథలాపూర్ లో ఎమ్మార్వో ఆఫీసులో ఆర్ ఐ గా. విధులు నిర్వహిస్తున్న మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన మద్దెల నగేష్ మరియు మొగిలిపేట లో జే ఎల్ ఎమ్‌గా పనిచేస్తున్న విష్ణు విధి నిర్వహణలో భాగంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కార్యాలయంలో విధులు సక్రమంగా నిర్వహించినందుకు గాను మన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న వారిని మొగిలిపేట గ్రామం లో ఘనంగా సన్మానించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, గ్రామానికి చెందిన ముఖ్య కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రమేష్,ఎనేడ్ల రాములు, జలపతి రెడ్డి, మాసుల బుచ్చిరెడ్డి, మాసుల చిన్నయ్య, గంధం రాజేందర్, లింగాల చిన్న రాజం, మెట్పల్లి కి చెందిన కూన గోవర్ధన్ తదితరులున్నారు.

## జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు జగిత్యాల జ్యోతి హై స్కూల్ విద్యార్థి ఎంపిక




**జగిత్యాల జనవరి 31( ప్రజా మంటలు) :** జ్యోతి హై స్కూల్ మరియు ఐఐటి అకాడమీకి చెందిన 6వ తరగతి విద్యార్థి వుడుతలపల్లి గౌతమ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ మేడ్చల్- మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ వారు నిర్వహించిన 67 స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ అండర్ 14 విభాగం లో పాల్గొనీ తన అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రజత పథకం సాధించాడు., వచ్చేనెల 5 నుండి 8వ తేది వరకు జారండ్ రాష్ట్రంలో నిర్వహిం చబడే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకి ఎంపిక అయ్యాడు., ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు మరియు విద్యార్థి తండ్రి మరియు తెలంగాణ స్టేట్ పోలీస్ ట్రైనింగ్ అకాడమీ కరీంనగర్ సీఐ వేణుగోపాలరావు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు,శ్రీధర్ రావు ,మౌనిక రావు , అజిత, రజిత మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎల్కతుర్తి జనవరి 31 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో ఎర్రబెల్లి లింగారావు తల్లి ఎర్రబెల్లి రాధమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి హార్దిక సాయంగా బియ్యం అందజేసిన తంగళ్ళపల్లి రమేష్ తదనంతరం ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతున్న బుగ్గ రవినీ పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పండ్లు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ అంబల స్వామి ములుగురి భాస్కర్ తిరుమల రావు వేణు సందీప్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కంచి పీఠాధిపతిని దర్శించుకున్న బీజేపీ యువ మోర్చా నేత

**సికింద్రాబాద్, జనవరి 31 ( ప్రజామంటలు) :** కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీ విజయేంద్ర శంకర సరస్వతీ స్వామిజీని బుధవారం స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయ ంలో రాష్ట్ర బీజేపీ యువమోర్చా నాయ కులు మర్రి పురూరవరెడ్డి దర్శించు కున్నారు. ఈసందర్భంగా స్వామిజీ మర్రి పురూరవరెడ్డికి ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమం లో స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయ కమిటీ చైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలు



**గొల్లపల్లి జనవరి 31 (ప్రజా మంటలు) :** గొల్లపల్లి మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గద్దర్ తన ఆట పాటలతో రాష్ట్ర ప్రజలందరినీ ఉత్తేజపరుస్తూ తెలంగాణ ఆకాంక్షను ప్రజలందరికీ వివరించాడు. అలాగే రాష్ట్రం సాధించిన తర్వాత కూడా దొరల నియంతృత్వ పోకడలను నిరసిస్తూ సామాజిక తెలంగాణ, ప్రజా తెలంగాణ ఏర్పడాలని తన చివరి శ్వాస వరకు ప్రయత్నించాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దెల గోవర్ధన్, పట్టణ శాఖ అధ్యక్షుడు గంగాధర మధుసూదన్, ప్రజాసంఘాల నాయకులు అంకం భూమయ్య ,జంగిలి సత్యం, గడుగు విజయ్, చిర్ర దిలీప్, సదానందం, కొంద్ర తిరుపతి శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ సన్నాహక సమావేశం




**ఎల్కతుర్తి జనవరి 31 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండలంలోని మూడు గ్రామాల నుండి ఫిబ్రవరి తేదీ 3 తారీకు రోజున హైదరాబాదులో జరిగే ఓబీసీ సమావేశానికి జన సమీకరణ చేయడంలో భాగంగా ఆరే సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుకినే సుధాకర్. జిల్లా కార్యదర్శి హింగే భాస్కర్. అంబీరు శ్రీనివాస్ మండల అధ్యక్షుడు కుడితాడి రాజు. ప్రధాన కార్యదర్శి హింగే రవీందర్. మూడు గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలం లోని సూరారం. దామెర .ఆరేపల్లి. గ్రామాలలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఓబీసీ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల ఆరెకుల విద్యార్థులకు ఎంతో నష్టం జరుగుతుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి గ్రామంలోనే ప్రతి ఇంటి నుండి ఒకరు విధిగా మీటింగ్ కు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరినారు ఇట్టి కార్యక్రమంలో మూడు గ్రామా ల నుండి బూర్గుల రామారావు బూర్గుల నాగరాజు మోరే బాబురావు. మోరే రవీందర్. కరట్ల పెల్లి నగేష్. ఇరువాలా సాంబయ్య. మొగిలి. సుధాకర్ .శ్రీనివాస్. శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు

## సిరికొండ గ్రామపంచాయతీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అడ్లూరి

**బుగ్గారం జనవరి 31 (ప్రజా మంటలు) :** మండలంలోని సిరికొండ గ్రామ పంచాయతీ నూతన కార్యాలయాన్ని బుధవారం రోజున లిప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సావ కార్యక్రమంలో మమల్ని భాగస్వాములను చేసినందుకు ధన్యవాదాలు తెలియేస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని,గత రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి సరైన ఫలితాలు రాకపోవడంతో ప్రజలు మార్పు కోరుకోవడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నామని,ప్రజలకు మేలు జరిగే విషయంలో పార్టీలకు అతీతంగా పని చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో...బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఉపాధ్యక్షులు నర్సాగౌడ్ సర్పంచ్ చెన్నమల్ల దివ్య ప్రవీణ్ నర్సాగౌడ్ తాండ్ర అశోక్ రావు కుంట మహేష్ బాల్సాని గంగారం బండ్ల గంగరాజు బలుమూరు సురేందర్రావు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి జక్కుల సత్తయ్య గాలి పెల్లి రాయమల్లు సికిరి అంజన్న కండ్లె మదన్ రహ్మత్ ఖాన్ వేముల నరేష్ గజ్జల అంజి పుట్టపాక వెంకటేశ్వర్లు మిట్టపల్లి బండారి సత్యంరావు కుమ్మరి సత్తయ్య కుమ్మరి మరి రాజమల్లు వెంకటేశ్వరరావు నక్క సత్తయ్య బేర తిరుపతి. దితరులు పాల్గొన్నారు.



## నిలకడగా మయాంక్ అగర్వాల్ ఆరోగ్యం



టీమిండియా క్రికెటర్, కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం విమానంలో తన ముందు ఉన్న ద్రవ పదార్థాన్ని మంచి నీళ్లు అనుకుని తాగడంతో.. నోటి, గొంతులో మంటతో ఇబ్బందిపడ్డాడు. దీంతో అతడిని హుటాహుటిన అగర్తలలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మయాంక్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. మయాంక్ నేడు ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అవుతారని తెలుస్తోంది.మయాంక్ అగర్వాల్ జనవరి 26-29 మధ్య అగర్తలలో త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌లలో మయాంక్ 51, 17 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తర్వాత మయాంక్ ఢిల్లీకి విమానంలో బయలుదేరాడు. సీటు ముందున్న పౌచ్‌లోని బాటిల్‌లో ఉన్న ద్రవాన్ని మంచి నీళ్లుగా భావించి తాగాడు. కొద్దిసేపటికే అతడు తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. గొంతు వాపు, బొబ్బలతో ఇబ్బందిపడ్డాడు. మెడికల్ ఎమర్జెన్సీతో విమానం వెనక్కి రాగా.. హుటాహుటిన అతడిని అగర్తలలో ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స అనంతరం అతడు కోలుకున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా మయాంక్ అగర్వాల్ సారథ్యంలోని కర్ణాటక జట్టు ఫిబ్రవరి 2వ తేదీన తన తదుపరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. సూరత్‌లో రైల్వేస్‌తో ఈ మ్యాచ్ జరగనుంది. మయాంక్ ఈ మ్యాచ్‌లో ఆడగలడా? లేదా? అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మయాంక్ గత కొంతకాలంగా భారత జట్టులో ఆడలేదు. 5 ఫిబ్రవరి 2020న హామిల్టన్ వన్డేలో న్యూజిలాండ్‌పై చివరి మ్యాచ్ ఆడాడు. ఇప్పటివరకు భారత జట్టు తరఫున 21 టెస్టులు, 5 వన్డేలు ఆడాడు. 4 సెంచరీల సహాయంతో టెస్టులో 1488 పరుగులు చేయగా.. వన్డేల్లో 86 పరుగులు చేశాడు.

## మిగిలిన మూడు టెస్టులకూ విరాట్ కోహ్లీ దూరం

ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని తొలి రెండు టెస్ట్‌లకు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాల కారణంగా విరాట్ తప్పుకున్నాడని, మిగిలిన మూడు టెస్టులకు అతడు అందుబాటులో ఉంటాడని బీసీసీఐ తెలిపింది. అయితే విరాట్ ఇంగ్లండ్‌తో జరిగే చివరి మూడు మ్యాచ్‌లకు కూడా అందుబాటులో ఉండడని సమాచారం తెలుస్తోంది. చివరి మూడు టెస్ట్‌లకు నేడు భారత జట్టును బీసీసీఐ ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో విరాట్ ఎంట్రీపై ఆసక్తి నెలకొంది.విరాట్ కోహ్లీ తల్లి సరోజ్ కోహ్లీ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని, ఆమెను దగ్గరుండి చూసుకునేందుకే కింగ్ మిగతా టెస్ట్‌లకు కూడా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తొలి రెండు టెస్ట్‌ల నుంచి కోహ్లీ తప్పుకోవడానికి కారణం అనుష్క శర్మ ప్రెగ్నెన్సీనే అని అందరూ ముందుగా అనుకున్నా.. తల్లి అనారోగ్యం అని తాజాగా తెలుస్తోంది. చివరి మూడు టెస్ట్‌లకు బుధవారం జట్టును ప్రకటించాల్సి ఉన్నా.. విరాట్ నుంచి ఇప్పటివర?కు ఎలాంటి సమాచారం లేదని ఓ బీసీసీఐ ప్రతినిధి మీడియాకు చెప్పారు. ఒకవేళ విరాట్ కోహ్లీ ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్ట్‌లకు దూరమైతే టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ? అనే చెప్పాలి. గాయాల కారణంగా ఇప్పటికే కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా సేవలను రెండో టెస్ట్‌కు కోల్పోయిన భారత్.. కోహ్లీ కూడా దూరమైతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. భారత బ్యాటర్ల ఫామ్ కూడా ఆందోళన కలిగిస్తోంది. మొదటి టెస్ట్ ఛేదనలో కోహ్లీ ఉంటే. ఫలితం మరోలా ఉండేదే. వికెట్ల పతనాన్ని విరాట్ అడ్డుకునేవాడు. విరాట్ అందుబాటులో ఉంటాడో లేదో మరికొద్ది గంటల్లో తెలిసిపోనుంది.

## యాంకర్‌పై శిఖర్ ధావన్ ఫన్నీ కామెంట్



శిఖర్ ధావన్ ప్రస్తుతం చాలా కాలంగా టీమిండియాలో భాగం కావడంలేదు. అయితే ఈ డ్యాషింగ్ ప్లేయర్ ఐపీఎల్‌లో మాత్ర తన సత్తా చాటుతూనే ఉన్నాడు. తన క్రీడలతో పాటు, శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితంలో వార్తల్లోకి వస్తున్నాడు. ఇప్పుడు శిఖర్ ధావన్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఓ డైలాగ్‌తో ప్రస్తుతం సోషల్ మీడియాలో నిలిచాడు. ఈ మాటతో ఆ యాంకర్‌తో సహా అందరూ ఆశ్చర్యపోయారు. కాగా, ఈ పోడ్‌కాస్ట్‌లో, శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితం, భార్య, కొడుకు గురించి బహిరంగంగా మాట్లాడాడు. అలాగే, ఈ పోడ్‌కాస్ట్‌లో, శిఖర్ ధావన్ యాంకర్ కరిష్మా మెహతాతో 'లా ఆఫ్ అట్రాక్షన్'పై మాట్లాడాడు. అయితే, ఈ సమయంలో, భారత క్రికెటర్ ఫన్నీ స్టైల్ కనిపించింది. 'లా ఆఫ్ అట్రాక్షన్' విషయానికి వస్తే.. తనకు చాలా నమ్మకం ఉందని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. తాను కూడా ఈ సిద్ధాంతాన్ని నమ్ముతానని, వాస్తవానికి ఇదే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌నకు హాజరైనట్లు యాంకర్ తెలిపింది. లా ఆఫ్ అట్రాక్షన్ విషయానికి వస్తే, నేను పెద్ద అభిమానిని, నేను ఈ చట్టాలను నమ్ముతాను అని యాంకర్ చెప్పింది. రీసెంట్ గా దీనికి సంబంధించిన వర్క్ షాప్ లో పాల్గొన్నాను అంటూ చెప్పుకొచ్చింది. ఆ తర్వాత శిఖర్ ధావన్ మాట్లాడుతూ మీరు నన్ను కూడా ఆకర్షించారు? అంటూ బాంబ్ పేల్చాడు.ఆ సమయంలో యాంకర్ మాట్లాడుతూ, ఈ ఇంటర్వ్యూ 100 శాతం ఆకర్షిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. దీంతో పాటు భారత మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నుంచి తాను నేర్చుకున్న విషయాలను శిఖర్ ధావన్ చెబుతూ.. సచిన్ టెండూల్కర్ అంకితభావం, ఆటపై ఉన్న ప్రేమ అభినందనీయం, ఆయన నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను అంటూ తెలిపాడు. కాగా, శిఖర్ ధావన్ ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు.